# బోధన లక్ష్యాల వర్గీకరణ

1. జ్ఞానాత్మక రంగానికి సంబంధించిన లక్ష్యాలు?

జ. జ్ఞానం, అవగాహన, వినియోగం

2. భావావేశ రంగానికి సంబంధించిన లక్ష్యాలు?

జ. అభిరుచులు, వైఖరులు, ప్రశంశలు

3. మానసిక చలనాత్మక రంగానికి సంబంధించిన లక్ష్యాలు?

జ. నైపుణ్యాలు

4. జ్ఞానం అనే లక్ష్యానికి స్పష్టీకరణలు?

జ. జ్ఞప్తికి తెచ్చుకోవడం, గుర్తించడం

5. విద్యార్థి సాంఘిక శాస్త్రానికి సంబంధించిన తేదీలు, పదాలు, భావనలు, ధోరణులు, సూత్రాలు, పదజాలాలు జ్ఞప్తికి తెచ్చుకునే స్పష్టీకరణ?

జ. జ్ఞప్తికి తెచ్చుకోవడం

6. విద్యార్థి అడవులకు సంబంధించిన భావనలను జ్ఞప్తికి తెచ్చుకోవడం ఏ లక్ష్యం?

జ. జ్ఞానం

7. విద్యార్థులు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన తేదీలు, పదాలు, భావనలు, ధోరణులు, సూత్రాలు, పదజాలాలు గుర్తించడం ఏ లక్ష్యం?

జ. గుర్తించడం

8. అవగాహనలోని స్పష్టీకరణాలు?

జ. వివరణ, భేదాలు చెప్పడం, సరిపోల్చడం, వర్గీకరించడం

9. విద్యార్థులు భావనలు, సూత్రాలు, సిద్ధాంతాలు వివరించే లక్ష్యం?

జ. అవగాహన

10. విద్యార్థులు సాంఘిక శాస్త్రంలోని వివిధ భేదాలను గుర్తించే లక్ష్యం?

జ. అవగాహన

11. విద్యార్థులు ఆకురాలు అడవులు , చిట్టడవులు, సతత హరితారణ్యాలకు మధ్య బేధాన్ని తెలిపే లక్ష్యం?

జ. అవగాహన

12. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను ఓ దానితో మరొకటి సరిపోల్చే లక్ష్యం?

జ. అవగాహన

13. విద్యార్థి సాంఘిక శాస్త్రంలోని వివిధ భావనలు, విషయాలను వర్గీకరించడం?

జ. అవగాహన

14. విద్యార్థి తాను తెలుసుకున్న విషయాల పరస్పర సంబంధాలను గుర్తించడం ఏ లక్ష్యం?

జ. అవగాహన

15. విద్యార్థి వివిధ భావనలకు, సూత్రాలకు, ప్రక్రియలకు ఉదాహరణలివ్వడం?

జ. అవగాహన

16. విద్యార్థి సేకరించిన వివిధ దత్తాంశాలను వివిధ రకాలుగా వ్యాఖ్యానించడం ఏ లక్ష్యం?

జ. అవగాహన

17. విద్యార్థి ప్రకటించిన విషయాలను తనకున్న జ్ఞానంతో సమన్వయ పరిచి తప్పులను గుర్తించడం?

జ. అవగాహన

18. విద్యార్థి తనకున్న జ్ఞానం ఆధారంగా తప్పులను సవరించడం?

జ. అవగాహన

19. విద్యార్థి అడవులు పెంచడం వల్ల కలిగే లాభాలను ఉదహరించడం ఏ లక్ష్యం?

జ. అవగాహన

20. విద్యార్థి తాను నేర్చుకున్న, అవగాహన చేసుకున్న జ్ఞానాన్ని అవసరమైన సందర్భాల్లో ఉపయోగించి సమస్యా పరిష్కారం చేయడాన్ని ఏమంటారు?

జ. వినియోగం

21. విద్యార్థి సమస్యను గుర్తించి అవగాహన చేసుకున్న విషయాల ఆధారంగా విశ్లేషించడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

22. విద్యార్థి వివిధ సాంఘిక శాస్త్ర ప్రక్రియలకు దృగ్విషయాలకు, కారణాలను తెలుపడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

23. విద్యార్థి ఫలితాన్ని గమనించి కారణాన్ని పరిశీలించి తగిన సంబంధం ఏర్పర్చడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

24. కారణానికి, ఫలితానికి మధ్య సంబంధం ఏర్పరచడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

25. విద్యార్థి పరిశీలించిన విషయాల నుంచి సామాన్యీకరణం చేయడం?

జ. వినియోగం

26. విద్యార్థి సమస్యా పరిష్కారానికి నూతన పరికల్పనల్ని రూపొందించడం?

జ. వినియోగం

27. విద్యార్థి తాను రూపొందించిన పరికల్పనలు సరైనవో కావో  ధృవీకరించడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

28. సమస్యా పరిష్కారానికి తాను సేకరించిన సమాచారం తగిందో లేదోనని గ్రహించడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

29. విద్యార్థి నూతన పరిస్థితితో సమస్యా పరిష్కారానికి తన వద్దనున్న సమాచారం తగిందో లేదోనని గ్రహించి అవసరమైతే ఇతర సమాచారాన్ని సేకరించడవలసింది కూడా చెప్పగలగడం?

జ. వినియోగం

30. విద్యార్థి భావనలను ఊహించి నిర్ణయాలు చేయగలడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

31. భావావేశ రంగంలో ముఖ్య లక్ష్యాలు?

జ. అభిరుచులు, వైఖరులు, అభినందన

32. విద్యార్థి సాంఘిక సమస్యలకు సంబంధించిన పుస్తకాలు, వార్తలు, పత్రికలు చదవడం ఏ లక్ష్యం?

జ. అభిరుచులు లేదా ఆసక్తి

33. విద్యార్థి పాఠశాల్లో, సామాజిక కార్యకలాపాల్లో భాగస్వామి అయి చురుగ్గా పాల్గొనడం ఏ లక్ష్యం?

జ. అభిరుచి లేదా ఆసక్తి

34. విద్యార్థి సాంఘిక అధ్యయనానికి  సంబంధించిన చార్టులు, మ్యాపులు, చిత్ర పటాలు, నమూనాలు సేకరించడంలో ఉత్సాహం చూపించడం?

జ. అభిరుచి/ ఆసక్తి

35. విద్యార్థి అడవుల్లో నివసించే జంతువుల బొమ్మలు సేకరించడం ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?

జ. అభిరుచి/ ఆసక్తి

36. విద్యార్థి సామాజిక, ఆర్థిక రాజకీయ, పౌర సమస్యలను చర్చించడం ఏ లక్ష్యం?

జ. అభిరుచి/ఆసక్తి

37. విద్యార్థులు వస్తు ప్రదర్శనలను ఏర్పాటు చేయడంలో ఉత్సాహం చూపడం, తాము సేకరించిన వస్తువులను ప్రదర్శించడం?

జ. అభిరుచి/ ఆసక్తి

38. విద్యార్థి భౌగోళిక, చరిత్రాత్మక, రాజకీయ ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలను సందర్శించడానికి ఇష్టపడడం?

జ. అభిరుచి/ ఆసక్తి

39. భావప్రేరితమైనవి, విద్యార్థుల భావోద్రేకాన్ని పెంపొందింపచేసేవి?

జ. వైఖరులు

40. దేశభక్తిని పెంపొందించుకోవడం?

జ. వైఖరులు

41. ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం?

జ. వైఖరులు

42. జాతీయ సమస్యలపై తన అభిప్రాయాలు తెలియజేయడం?

జ. వైఖరి

43. అంతర్జాతీయ అవగాహనతో జాతీయ సమస్యలను పరిశీలించడం?

జ. వైఖరి

44. సామాజిక కార్యక్రమాల్లో ఇతరులకు సహకరించడం?

జ. వైఖరి

45.విద్యార్థి చరిత్ర, ఆచారవ్యవహారాలు,నాయకుల గొప్పతనం,ఇతరుల పట్ల గౌరవం కలిగి ఉండటం?

జ. వైఖరి

46. చట్టం, న్యాయం, వివిధ నూతన విషయాల పట్ల నమ్మకాన్ని కలిగి ఉండటం?

జ. వైఖరి

47. సామాజిక వర్గాలకు చెందిన ప్రజల పట్ల సద్భావన కలిగి ఉండటం?

జ. వైఖరి

48. ఆసక్తికరమైన సంఘటనల వల్ల విద్యార్థిలో భావోద్రేకత కలిగి రూపొందేది?

జ. అభినందన/ ప్రశంస

49. భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తించి అభినందించడం?

జ. అభినందన

50. వివిధ ఆవిష్కరణలు, అన్వేషణల గొప్పదనాన్ని గుర్తించి ప్రశంసించడం?

జ. అభినందన/ ప్రశంస

51. ఆలోచనలకు, ఆచరణకు ముఖ్య సమన్వయం?

జ. మానసిక చలనాత్మక రంగం

52. మానసిక చలనాత్మకరంగం లోని నైపుణ్యాలు?

జ. పటాలు గీసే నైపుణ్యం నిర్వహణానైపుణ్యం పరిశీలనా నైపుణ్యం
అభివ్యంజన నైపుణ్యం నివేదనా నైపుణ్యం

53. వివిధ రకాల చిత్రాలు, పటాలు, మ్యాపులు గీచి భాగాలు గుర్తించడంలో నైపుణ్యాలు?

జ. పటాలు గీయడంలో నైపుణ్యం

54. విద్యార్థి చిత్రాలను, పటాలను, మ్యాపులను తగినంత వేగంతో గీస్తాడు?

జ. పటాలు గీసే నైపుణ్యం

55. వివిధ వస్తువుల మధ్య సమస్వయంతో జరిగే నైపుణ్యాలను ఏమంటారు?

జ. నిర్వహణ లేదా హస్త నైపుణ్యం

56. విద్యార్థి ఓ వస్తువు నమూనాను తయారు చేసే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం?

జ. నిర్వహణా నైపుణ్యం

57. పరికరాలను ఉపయోగించేటప్పుడు తగిన జాగ్రత్త వహించడంలో ఏ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాడు?

జ. నిర్వహణా నైపుణ్యం

58. విద్యార్థికి ఇచ్చిన పటంలో నమూనాలని, వివిధ భాగాల స్థానాలను కచ్చితంగా సూచించడం?

జ. పరిశీలనా నైపుణ్యం

59. విద్యార్థి భావనలతో, నిర్వచనాలతో స్పష్టతను, పటాల క్రమాలను పరిశీలించగలగడం?

జ. పరిశీలనా నైపుణ్యం

60. ఉపాధ్యాయుడు బోధనలో ఎంత వరకు సఫలీకృతుడయ్యాడనేది దేనిపైఆధారపడుతుంది?

జ. అభివ్యంజన నైపుణ్యం

SAKSHI

61. విద్యార్థి చెప్పవలసిన విషయాన్ని సరళమైన వ్యాఖ్యానాలతో ఎలాంటి భావాన్నైనా వ్యక్తీకరించే నైపుణ్యాన్ని సంపాదించడం?

జ. అభివ్యంజన నైపుణ్యం

62. సాంఘిక శాస్త్ర విషయాలను తెలిపేటప్పుడు కచ్చితమైన సాంకేతిక పదాలను వినియోగించడంలో నైపుణ్యాన్ని విద్యార్థి సంపాదించడం?

జ. అభివ్యంజన నైపుణ్యం

63. పాఠశాలలో ప్రతిదశలోను కొన్ని సామర్థ్యాలను పెంపొందించాలని సూచించిన కమిటీ?

జ. 1986 జాతీయ విద్యా విధానం

64. యునెస్కో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎడ్యుకేషన్‌లో పనిచేసిన ప్రొఫెసర్?

జ. ఆర్ హెచ్ దవే

65. ఆర్ హెచ్ దవే అధ్యక్షతన ఏర్పడిన కమిటీ రూపొందించిన నివేదికలో ప్రాథమిక స్థాయిలో దేనికి సంబంధించిన కనీస అభ్యసన స్థాయిలను తరగతి వారీగా ఇచ్చారు?

జ. భాష, గణిత శాస్త్రం, పరిసరాల విజ్ఞానం

66. నియత, అనియత విద్యల్లో ఆచరించడానికి, సాధించడానికి విద్యా ధ్యేయాలు?

జ. కనీస అభ్యసన స్థాయిలు

67. ఆశించిన అభ్యసనా ఫలితాలు?

జ. కనీస అభ్యసనా స్థాయిలు

68. పరిశీలించే తుది ప్రవర్తనల రూపంలో నిర్వచించిన అభ్యసనా ఫలితాలు?

జ. కనీస అభ్యసన స్థాయిలు

69. ప్రతి విద్యార్థి ఓ తరగతి/ దశ అంతంలో అధికారం పొందగలిగే అభ్యసనా సామర్థ్యాలు ?

జ. కనీస అభ్యసన స్థాయిలు

70. ఉపాధ్యాయులకు విద్యా విధానంలో మార్గ దర్శకత్వం ఇవ్వడానికి ఉపయోగపడేవి?

జ. కనీస అభ్యసనా స్థాయిలు

71. విద్య జీవితానికి అనుసంధానమైన, ఆచరణాత్మకమైనదిగా, అధ్యయన ఫలితాలు సాధించడానికి?

జ. కనీస అభ్యసనా స్థాయిలు

72. కనీస అభ్యసన స్థాయిల భావనలో ప్రధానాంశాలు?

జ. 3 1) కనీసం 2) స్థాయిలు 3) అభ్యసనం

73. అభ్యసనానికి సంబంధించిన గుణాలు తెలిపేవి?

జ. కనీసం, స్థాయిలు

74. వ్యక్తికి తన పరిసరాలతో ఫలవంతంగా పరస్పరం అభివృద్ధి చెందే శక్తి?

జ. సామర్థ్యం

75. దీర్ఘకాలిక అభ్యసనం వల్ల సాధించేది?

జ. సామర్థ్యం

76. ఓ కృత్యాన్ని సరైన విధంగా చేయడాన్నేమంటారు?

జ. సామర్థ్యం

77. ఉత్సాహం, ధారాళిత, కష్టించి పనిచేయడం, శుభ్రత, సహజత్వం, పొదుపు దేని లక్షణాలు?

జ. సామర్థ్యం

78. ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానం విద్యా ప్రణాళికలో అంశాలకు ఎన్ని ప్రధాన సామర్థ్యాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు?

జ. పది

79. పది ప్రధాన సామర్థ్యాలకు ఎన్ని కనీస అభ్యసన స్థాయిలు రూపొందించారు?

జ. 176

80. ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞాన బోధన అభ్యాసనలు విద్యార్థి కేంద్రంగా, కృత్యాధారంగా సామర్థ్యాలు ఆధారపడి ఉండాలని సూచించింది?

జ. జాతీయ విద్యా విధానం

SAKSHI